కులూలో మహిళ మృతి

సిటీబ్యూరో, ఫిబ్రవరి 12 (నమస్తే తెలంగాణ) : హిమాచల్‌ప్రదేశ్‌లోని కులూ పర్యటనకు వెళ్లిన జహీరాబాద్ వాసి ప్రమాదవశాత్తు మరణించింది. ఆదివారం కులూ ప్రాంతంలో పారాగ్లైడింగ్ చేస్తుండగా జరిగిన ప్రమాదంలో.. జహీరాబాద్‌కు చెందిన నవ్య (26) మరణించినట్లుగా కులూ పర్యాటక శాఖ అధికారి సునైనా శర్మ వెల్లడించారు. కులూ అధికారి తెలిపిన వివరాల ప్రకారం.. నవ్య తన భర్త సాయి మోహన్‌తో కలిసి చండీగఢ్‌లోని మహాలిలో ప్రైవేటు ఉద్యోగాలు చేస్తున్నారు. వీకెండ్ కావడంతో మిత్రులతో కలిసి కులూకు వెళ్లి పారాగ్లైడింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు బెలూన్ కుప్పకూలి నవ్య మరణించింది.

ట్రాన్స్‌జెండర్ బ్యాగ్, సెల్‌ఫోన్ చోరీ

కవాడిగూడ, ఫిబ్రవరి 12: ఆటోలో ప్రయాణిస్తున్న ఓ ట్రాన్స్‌జెండర్‌ను బురిడీ కొట్టించి ఇద్దరు ద్విచక్ర వాహనదారులు ఆమె చేతిలో ఉన్న బ్యాగ్, మొబైల్ ఫోన్‌ను ఎత్తుకెళ్లారు. దోమలగూడ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కథనం ప్రకారం... ముషీరాబాద్ పార్శిగుట్టకు చెందిన షేక్ సాజీద్ అహ్మద్(ట్రాన్స్‌జెండర్)(22) అబిడ్స్‌లోని మెథడిస్ట్ డిగ్రీ కాలేజీలో డిగ్రీ సెకండియర్ చదువుతున్నాడు. మహ్మద్ అలీ(19) అనే విద్యార్థి మల్లేపల్లిలోని అన్వర్ ఉలీ ఉలూన్ కాలేజీలో డిగ్రీ సెకండియర్ చదువుతున్నాడు. మీర్జా ఇస్మాయిల్ అలీ బేగ్(19) మెథడిస్ట్ కళాశాలలో డిగ్రీ సెకండియర్ చదువుతున్నాడు. వీరిద్దరూ స్నేహితులు. కాగా తన కాలేజీలో చదువుతున్న షేక్ సాజీద్ అహ్మద్ కదలికలను గమనించిన మీర్జా ఇస్మాయిల్ అలీబేగ్ మహ్మద్ అలీకి ఫోన్ చేసి పిలిచాడు. ఆదివారం మధ్యాహ్నం లక్డికాపూల్ నుంచి ఆటోలో వస్తున్న ట్రాన్స్‌జెండర్‌ను వారిద్దరూ వెంబడించి తెలుగుతల్లి ఫ్లైవర్ కట్టమైసమ్మ దేవాలయం సిగ్నల్ వద్దకు రాగానే ద్విచక్రవాహనంపై వచ్చి ట్రాన్స్‌జెండర్ బ్యాగ్, సెల్‌ఫోన్‌ను లాక్కొని పరారయ్యారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు 24 గంటల్లో నిందితులను పట్టుకున్నారు. నిందితులు లాక్కెళ్లిన తులంన్నర బంగారం, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకొని సోమవారం సాయంత్రం వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

తాగొచ్చి భార్యను చితకబాదిన భర్త..

గర్భంలో ఉన్న శిశువు మృతి

అబిడ్స్, ఫిబ్రవరి 12 : మద్యం మత్తులో భర్త కొట్టడంతో కడుపులో ఉన్న శిశువు మృతిచెందిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. మంగళ్‌హాట్ పోలీసుల కథనం ప్రకారం... మంగళ్‌హాట్‌కు చెందిన విజయ్‌సింగ్‌కు జిన్సీ చౌరాహీకి చెందిన పూజా సింగ్‌తో రెండేండ్ల క్రితం వివాహమైంది. ప్రస్తుతం ఆమె ఎనిమిది నెలల గర్భవతి. బేగంబజార్‌లోని ఓ దుకాణంలో పనిచేసే విజయ్‌సింగ్ నిత్యం తాగి వచ్చి భార్యను వేధించేవాడు. ఈనెల 7న తాగివచ్చి భార్యను కొట్టడంతో పుట్టింటికి వెళ్లింది. 8న కడుపులో నొప్పి రావడంతో స్థానిక వైద్యుడి దగ్గరకు తీసుకెళ్లారు. 9న నొప్పి ఎక్కువ కావడంతో నీలోఫర్‌కు తరలించారు. అక్కడి వైద్యులు ఆమెకు స్కానింగ్ పరీక్షలు చేసి గర్భంలో శిశువు మృతి చెందినట్లు నిర్ధారించారు. శస్త్ర చికిత్స చేసి శిశువును బయటకు తీశారు. పోలీసులు విజయ్‌సింగ్‌పై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.

మైనర్‌పై లైంగికదాడి.. నిందితుడి అరెస్టు

హయత్‌నగర్, ఫిబ్రవరి 12 : ఓ మైనర్ పై లైంగిక దాడి చేసిన ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం ఆలస్యంగా వెలుగుచూసింది. ఇన్‌స్పెక్టర్ నిరంజన్ కథనం ప్రకారం... సూర్యపేట జిల్లా, సోలిపేట గ్రామానికి చెందిన రామ్లా రామచందర్(50), భార్యాపిల్లలతో కలిసి బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని గుడిసెల్లో ఉంటున్నాడు. ఆదివారం పక్కనే ఉండే గుడిసె వద్ద పదేళ్ల బాలిక ఊయల ఊగుతుంది. బాలికను నమ్మించిన రామచందర్ నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. వారిని గమనించిన మరో బాలుడు స్థానికులకు విషయం తెలుపడంతో ఘటనా స్థలానికి చేరుకుని బాలికను రక్షించి రామచందర్‌ను పట్టుకున్నారు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

COURT NOTICE

COURT OF THE HON'BLE Ist JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: SECUNDERABAD

O.S.No: 1057 of 2022

Between:

The Hyderabad Public School, Society and Another ....Plaintiff

AND

M/s The Leader ....Defendant

To

M/s The Leader, 9-1-144/3, 4th Floor, Vani Nilayam Building, Sebastian Road, Next to St.Patricks School, Secunderabad, Telangana- 500003, Represented by **Mr. Roger Micheal Moss**

Kindly take Notice that Our Clients The Hyderabad Public School, Society and Hyderabad Public School, Ramanthapur ("the Plaintiff") filed the above Suit for Recovery of Money before the HON'BLE Ist JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: SECUNDERABAD ("the Hon'ble Court") After hearing the case of the Plaintiff, the Hon'ble Court directed the Plaintiff to take out service of Notice/Summons in the above Suit i.e. O.S No.1057 of 2022 through paper publication as substituted service vide its order dated 04/01/2024. Please be informed that the above Suit i.e. **O.S No. 1057 of 2023** is posted for your appearance either in person or through your Advocate/Counsel on **26th March, 2024 at 10:30 am.** Please note that in the event you fail to appear on the said date of hearing, the Hon'ble Court may proceed to hear the case of Plaintiff exparte and may pass appropriate orders in **O.S No.1057 of 2023** as per law. For any information relating to the above Suit, you may contact the Plaintiffs Legal Counsel office mentioned below.

//By Order of Hon'ble Court of the Hon'ble Ist JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: SECUNDERABAD //

through **A.P.Suresh & Associates,** Law Chambers

Plot No.18. Shree Ji Krupa, Chikoti Gardens, Begumpet, Hyderabad-500016, Telangana State India, Telephone. No: 040-23405029

ఆబ్కారీ శాఖలో భారీగా బదిలీలు

85 మంది ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 12 : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో ఆబ్కారీ శాఖలో భారీగా బదిలీలు జరిగాయి. ఇందులో రంగారెడ్డి ఆబ్కారీ డిప్యూటీ కమిషనర్ దేవేంద్రనాథ్ కరీంనగర్‌కు బదిలీ కాగా ఆయన స్థానంలో నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్ పి.దశరథ్ నియమితులయ్యారు. రంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఎ.చంద్రయ్య బదిలీ కాగా ఆ స్థానంలో అసిస్టెంట్ కమిషనర్‌గా ఆర్.కృష్ణ నియమితులయ్యారు. వీరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా 85 మంది ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

దొంగతనం కేసులో..

బండ్లగూడ, ఫిబ్రవరి 12 : దేవాలయంలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తి ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్‌లో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ నాగేంద్ర బాబు కథనం ప్రకారం... కిస్మత్‌పూర్ తండాకు చెందిన రాజు (45) అదే ప్రాంతానికి చెందిన శ్రీనివాసులు స్నేహితులు. కాగా 2018 సంవత్సరంలో డిఫెన్స్ కాలనీలోని ఓ దేవాలయంలో వీరిద్దరూ దొంగతనానికి పాల్పడ్డారు. ఈ కేసులో శ్రీనివాస్, రాజు పరారిలో ఉన్నారు. ఇటీవల కోర్టు ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ పోలీసులు ఈనెల 6న రాజును అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారు. అనంతరం రాజు అనారోగ్యానికి గురికావడంతో ఆదివారం పోలీసులు అతడ్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాజు మృతి చెందినట్లు తెలిపారు. ఇదిలా ఉంటే రాజును అరెస్టు చేయడంతోనే మనస్తాపానికి గురై మృతి చెందాడని బంధువులు పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన తెలిపేందుకు యత్నించారు. పోలీసులు వారికి నచ్చచెప్పి అక్కడి నుంచి పంపించారు. కాగా, ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

దగ్గుబాటి కుటుంబానికి ఊరట దక్కలేదు

రంగనాథనగర్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.అశోక్ కుమార్

సిటీబ్యూరో, ఫిబ్రవరి 12 (నమస్తే తెలంగాణ): గోపన్‌పల్లిలోని భూముల వ్యవహారంలో దగ్గుబాటి రామానాయుడు కుటుంబానికి హైకోర్టులో ఊరట లభించలేదని, ఈ ప్రచారాన్ని ఖండిస్తున్నామని రంగనాథనగర్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రంగనాథనగర్‌లో సర్వే నంబర్ 163, 276, 277, 278, 281లోని ప్లాట్ల యజమానులకు హైకోర్టు తీర్పు ఊరటనిచ్చింది. ఈ భూములపై హక్కులేని దగ్గుబాటి రామానాయుడు కుటుంబ సభ్యులు 2005లో హైకోర్టులో వాజ్యం వేశారు. దీనిపై సుప్రీం కోర్టులో, ఆ తర్వాత అక్కడి నుంచి మళ్లీ హైకోర్టులో వాదనలు జరిగాయి. చివరకు హైకోర్టులో ప్రస్తుత న్యాయమూర్తి వారి వాజ్యాన్ని డిస్మిస్ చేశారు. అదే సమయంలో ప్రభుత్వం కనుక ఆ భూమిని సేకరించదల్చుకుంటే న్యాయ పరిశీలన చేసి, సేకరించమని హైకోర్టు తెలిపింది. రామానాయుడు కుటుంబానికి ఎలాంటి ఊరట లభించలేదని, దిన పత్రికల్లో వచ్చిన వార్తలను ఖండిస్తున్నామని, ఇవన్నీ తప్పుడు ప్రచారాలని అశోక్‌కుమార్ వెల్లడించారు.

ఆటోను ఢీకొట్టిన కారు.. ఇద్దరికి గాయాలు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 12: అతివేగంగా వచ్చిన ఓ కారు రోడ్డుపక్కన పార్క్ చేసిన ఆటోను ఢీకొట్టడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... బంజారాహిల్స్ రోడ్ నం.11లోని సింగాడకుంటకు చెందిన ఎం.గోపాల్ అనే ఆటో డ్రైవర్ తన స్నేహితుడు అనీల్‌తో కలిసి ఆదివారం రాత్రి అబిడ్స్‌లోని జగదీష్ మార్కెట్‌కు వెళ్లి రాత్రి పదిన్నర సమయంలో ఇంటికి వస్తున్నారు. బంజారాహిల్స్ రోడ్ నం.12లోని అంకుర ఆస్పత్రి వద్ద ఆటోను ఆపి గోపాల్, అనీల్ లోపలే కూర్చుని మాట్లాడుకుంటున్నారు. అదే సమయంలో మితిమీరిన వేగంతో వచ్చిన కియా కారు (టీఎస్09ఎఫ్‌డబ్ల్యూ 2490) వెనకనుంచి ఆటోను ఢీకొట్టింది. దీంతో కారులో ఉన్న గోపాల్, అనిల్‌కు గాయాలయ్యాయి. కారు నడిపిస్తున్న వ్యక్తి మణికొండకు చెందిన వ్యాపారి తపేష్ అగర్వాల్‌గా గుర్తించారు. ఈ మేరకు బాధితుడు గోపాల్ సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఐపీసీ 279, 337 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 12: రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... గచ్చిబౌలిలోని ఇండియన్ బిజినెస్ స్కూల్ సమీపంలో ప్రదాన రహదారిపై ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని ఉస్మానియా దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. మృతుడి వివరాలు తెలియవని, జేబులో ఉన్న బస్‌పాస్‌పై వంశీకృష్ణ అని మాత్రమే ఉందని పోలీసులు తెలిపారు. చిరునామా ఇతర వివరాలు తెలియవని, మృతుడి బంధువులు, కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే పోలీసులను సంప్రదించాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WATER PROOFING

★ SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-319706

PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319663

PEST CONTROL

★ చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319375

GOLD FINANCE

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319697

FINANCIAL SERVICES

★ ఫైనాన్షియల్ సర్వీస్ మీ యొక్క కొత్త & పాత JCB, కార్, లారీలు, హిటాచి, బోర్‌వెల్ వాహనములకు లోన్స్ & ఇన్సూరెన్స్ చేయించబడును. 9848797778 / 9676795571. NT-311522

OLD AGE HOME

★ మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319830

TOURS & TRAVELS

★ మహాదేవ టూర్స్: ప్రతినెల కాశీ యాత్ర, 12/05, 23/05 - చార్‌ధామ్; ★02/07 - అమరనాథ్; ★28/03, 25/04 - ముక్తినాథ్; ★11/04 - రామేశ్వరం; ★25/03 - కామాఖ్య @ 9908844377. NT-313883

★ 29/02-రామేశ్వరం, అరుణాచలం 22 యా॥, 10 రో॥; ★16/03-కాశీ, నేపాల్, ముక్తినాథ్; ★06/04-కాశీలో 9 ని॥; ★27/04-అష్ట వినాయకులు; ★09/05-భువనేశ్వర్, కోణార్క్, కలకత్తా, గంగాసాగర్, కామాఖ్య; ★20/07-బద్రీ, కేదార్. భాస్కరరావు, Ph: 9848486847. NT-313986

PLOT FOR SALE

★ 100 ఫీట్ల రోడ్ ఫేసింగ్‌తో HMDA & RERA వెంచర్ @ ఆదిభట్ల TCS, కొంగరకలాన్ పాక్స్‌కాన్, రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు దగ్గరలో విల్లా ప్లాట్లు కలవు. 9052096001. NT-319348

PLOT FOR SALE

★ షాద్‌నగర్ టౌన్‌కి అతి సమీపంలో తక్షణ గృహ నిర్మాణానికి అనువైన DTCP/RERA (LP. 226/2023/H) వెంచర్‌లో అన్ని సదుపాయాలతో డైరెక్ట్ కంపెనీనందు ప్లాట్లు గజం: 7,499/- & 9,999/-. ఫ్రీ విజిట్‌కై: 8897390163. NT-319813

★ షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో గజం: 15,999/- వేలకే HMDA Approvedతో ఇల్లు కట్టుకోవడానికి రెడీగా ప్లాట్స్ కలవు. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-319386

★ ఘట్‌కేసర్‌కి అతి దగ్గరలో మరియు AIIMS హాస్పిటల్ మధ్య HMDA Plots తక్కువ ధరకు కలవు. ఇప్పుడే ఇళ్లు కట్టుకోవచ్చు. కొన్ని Plots కలవు. 9704695889, 9505980640. NT-319713

HMDA PLOTS

★ విజయవాడ హైవేని ఆనుకొని Choutuppal దగ్గరలో 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజి. ఆ॥డె॥ Bank Loan. Ph: 9989032598. NT-319702

LAND FOR SALE

★ అగ్రికల్చర్ ల్యాండ్ ఫర్ సేల్: 1 ఎకర @ బోనగిరి యాదాద్రి జిల్లా, నియర్ వివేరా హోటల్ ప్రక్కన. సంప్రదించండి: 9848031695, 6303237570. NT-313882

★ నారాయణఖేడ్ దగ్గరలో 1 గుంట భూమి 1.2 లక్షలకు, 5 గుంటలకు 5 లక్షలు మాత్రమే, 1 ఎకరానికి 19.9 లక్షలు భూమి అమ్మకానికి కలదు + మార్కెటింగ్ టీం కావలెను. Ph: 6304614531. NT-319385

FLAT FOR SALE

★ 2BHK W/F Ground Floor, 1137 Sft., 35.1 Sq.yds. UDS, Semi Gated 6yr. Old. Price-88LK, Slightly Negotiable @ Masjidbanda, Kondapur, Ph.No. 8978982622 & 9000321789. NT-319817

HOUSE FOR SALE

★ HMDA Layout INDP Houses 167 Sq.yds. 72L, 1290 Sft. Ready to occupy, WGL H/W, Annojiguda, ORR Service Rd. to 500 Mters. at Ghanapur. 9348101666 / 9966066662. NT-313881

HOTEL SALE/ LEASE

★ New Hotel for Sale or Lease with Pan Shop at Chandran Gutta, Balapur Road, Royal Colony. Contact: 7893879037 NT-PB

SCHOOL BUILDING LEASE

★ (G+3) Area 700 SqYds, 10567 Sft (Each Flr 2561 Sft), 16 Rooms, Play Ground, Next to Chaitanyapuri P.O., Dilsukhnagar, Ph: 8978705857, 9581455855. NT-319675

WANTED

jobs Apply Now!

★ శివశక్తి సినిమా థియేటర్, కాప్రా, ECIL నందు పని చేయుటకు స్టాఫ్ కావలెను. వివరాలకు ఫోన్: 8618232004. NT-3756

టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్

★ యూనిఫామ్స్ స్టిచింగ్ చేయుటకు అర్హెంటుగా "టైలర్స్" మరియు "కట్టింగ్ మాస్టర్స్" కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319360

MACHINE FOR SALE

★ బ్రాండెడ్ సుగర్ కేన్ జ్యూస్ మెషీన్ సేల్ అండర్ వారంటీ 100% 304 స్టెయిన్‌లెస్ స్టీల్ & వేస్ట్ కలెక్షన్ బాక్స్‌తో అమ్మకానికి కలదు. 9841590596. NT-319821

HOME TUTIONS

★ Home Tutions for Classes upto 10 (CBSE / ICSE / STATE), Intermediate, Degree, BE / B.Tech., IIT & NEET Foundation, Mains & Advanced, Chess by Talented Tutors. Welcome Male, Female Tutors. Contact: Ascent Study Circle, Ph: 9912353330, 9912340561. NT-319715

LOST

★ I, VEMBADI KRANTHI KUMAR, S/o. V.VENKATESHWAR RAO, R/o. H.No. 6-404/108, Maytri Kuteer, Laxma Reddy Palem, Abdullapurmet (M), Ranga Reddy Dist. T.S.. I have lost my Link original Regd. Document 3208/2018, at Hayathnagar bus-stand, if found contact 9652225141 NT-313888

★ I, Chinta Esther Helen, R/o. H.No. 1-9-287/A, Ramnagar Gundu, Hyderabad, T.S., have lost my original sale document bearing No. 2292/1998 of S.R.O., Chikkadpally while taking Xerox copy. If anybody found please inform above address or call 9704359863 NT-96555

LOSS OF DOCUMENT

★ I, CHITTIPOLU UMAMAHESHWAR S/o. CH. NARSIMHA, Age: 50yrs., Occ: Business, R/o. H.No.3-14-116/369/1, Judges Colony, Mansoorabad, RR Dist-500068. I have lost my Original Sale Deed Document bearing No. 315/2011 while travelling from Judges Colony to Vanasthalipuram on 08-01-2024. If anybody found please contact: 8790409552 NT-319226

CHANGE OF NAME

★ I, PRIYANKA SEEPANA, W/O: DHANUNJAYA RAO SEEPANA, R/O: FLAT 301, STAR RAINBOW APTS, PRASHANTHI HILLS COLONY, RAI DURGAM, HYD-32, TELANGANA, that I have changed my name to PRIYANKA SAMPATHIRAO for all future purposes. NT-319398

LOSS OF ORIGINAL DOCUMENTS

I, MITTAKORI SRI DEVI W/o. MITTAKORI MURALI GOUD, Age: 41 Yrs., Occ: Housewife, R/o. H.No. 3-130/2, Goutam Nagar, Patancheru, Municipality, Patancheru, Medak District, TS-502319. I Lost my Original Documents i.e, a) Original Sale Deed Document, b) Hospital bills, c) ATM Card, d) Aadhar Card, e) Office Bills, f) Birth Certificate on 11th February 2024 when I was go my office to my Car Parking. If anybody found please contact: 8639513824

CHANGE OF NAME

★ I, Morthala Nithya Sri, D/o. Morthala Krishna Reddy R/o. F.No. 20611, Indu Fortune Fields Gardenia, 13th Phase, Near Hitech City Railway Station, KPHB Colony, Kukatpally, Hyderabad, Telangana-500085. have changed my name to Morthala Nithya Sri Reddy NT-96553

★ I, MOHD ARIF S/o. MOHD YOUSUF R/o. H.No: 11-1-1204/1/171 Afzal Sagar Nampally Hyderabad-500001 passport bearing no. R184476 hereby change my name MOHAMMED ARIF UDDIN to MOHD ARIF and my father name MOHAMMED YOUSUF to MOHD YOUSUF for All future Purposes NT-311532

★ I, GADDAM SAMATHA REDDY W/o. GADDAM UPENDER REDDY, R/o. Plot No. 943, Defence Colony, Sainikpuri, Tirumalagiri, Hyderabad, Telangana-500093, Changed my Name From GADDAM SAMATHA to GADDAM SAMATHA REDDY NT-AS

★ I, Vardha Ramesh Goud, S/o. Narayana Goud, Age: 40 Yrs, Occ: Pvt Employee, R/o. H.No. 2-45, Brahmanapally Village, Abdullapurmet Mandal, R.R. Dist, T.S-501511, have stated that my daughter's name Varadha Reethika was changed as **Vardha Varshini** NT-319725

★ I, Syed Bilal Ahemed S/o. Syed Ahmed Mohiuddin R/o. 3-198, Aditya Nagar New Hafeezpet, Miyapur, Serlingampally, Hyd-500049, My changed name as **Syed Bilal Ahemad to Syed Bilal Ahmed** and my father Name changed as **Syed Ahemad Mohiuddin to Syed Ahmed Mohiuddin** for all perpuse NT-319725

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం. #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

హాషీష్ ఆయిల్ విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్

కొండాపూర్, ఫిబ్రవరి 12 : ఒడిశా, ఆంధ్రప్రదేశ్ నుంచి హాషీష్ ఆయిల్‌ను నగరానికి తీసుకు వచ్చి విక్రయిస్తున్న ఇద్దరిని చందానగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 760 ఎంఎల్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. చందానగర్ పోలీసుల కథనం ప్రకారం... లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి సమీపంలో ఎస్ఐ శ్రీధర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. తనిఖీల్లో భాగంగా ఆదివారం ఆటోను తనిఖీ చేస్తుండగా... ఆటోలో ఉన్న నర్మద్ ప్రవీణ్ కుమార్ (32), వద్దాడి సాయికుమార్ (28) రెండు బ్యాగులతో పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటనే పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారించగా పలు విషయాలు తెలిశాయి. ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నంకు చెందిన రాజారావు.. సాయికుమార్‌కు గంజాయితో పాటు హాషీష్ ఆయిల్‌ను సప్లయ్ చేస్తుంటాడు. బోరబండకు చెందిన ప్రవీణ్ కుమార్ సాయికుమార్ నుంచి కొనుగోలు చేసి, నగరంలో విక్రయాలు జరుపుతున్నాడని పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఇద్దరిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించగా, రాజారావు పరారీలో ఉన్నాడు. వారి వద్ద లభించిన హాషీష్ ఆయిల్‌ను సీజ్ చేశామని పోలీసులు తెలిపారు.

డబ్బులు కాజేసిన ఉద్యోగులపై కేసు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 12: పనిచేస్తున్న సంస్థకు చెందిన నిధులను దుర్వినియోగం చేయడంతో పాటు డబ్బులు కాజేసిన ఇద్దరు ఉద్యోగులపై బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. బీజేపీ నేత, రాజ్యసభ సభ్యుడు సీఎం.రమేశ్‌కు చెందిన రిత్విక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఉత్తరాఖండ్ ప్రాజెక్ట్‌లో వైఏ.సుధాకర్ అనే వ్యక్తి సీనియర్ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ మేనేజర్‌గా మూడేళ్లుగా పనిచేస్తున్నాడు. కడప జిల్లా పొద్దుటూరు ప్రాంతానికి చెందిన జయప్రకాశ్ ఉప్పర అనే వ్యక్తి బంజారాహిల్స్ రోడ్ నం.2లోని అదే కంపెనీ కార్యాలయంలో ఫైనాన్స్ సీనియర్ మేనేజర్‌గా పనిచేస్తుంటాడు. వీరిద్దరూ కలిసి కంపెనీకి చెందిన వెండర్ల వద్దనుంచి కమీషన్లు తీసుకోవడం, డీజిల్ కొనుగోలులో అవకతవకలకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు అందుకున్న యాజమాన్యం ఇటీవల ఆడిటింగ్ నిర్వహించింది. వీరిద్దరూ కలిసి సుమారు రూ.57లక్షల మేర అవకతవకలకు పాల్పడినట్లు తెలిసింది. వారిని కార్యాలయానికి పిలిచి ఆరా తీయగా అక్రమాలు నిజమేనని అంగీకరించారు. దీంతో వారిద్దరిపై చర్యలు తీసుకోవాలని రిత్విక్ ప్రాజెక్ట్స్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎన్.నారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఐపీసీ 408, 420 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

మద్యం మత్తులో.. బలవన్మరణం

జవహర్‌నగర్, ఫిబ్రవరి 12 : మద్యం మత్తులో ఓ వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డాడు. జవహర్‌నగర్ ఎస్‌హెచ్‌వో సీతారాం కథనం ప్రకారం... బాలాజీనగర్‌లోని శివాజీనగర్‌లో ఉంటే నడిమింటి ఉపేందర్, భార్య, ఇద్దరు కుమార్తెలతో కలిసి నివాసముంటున్నాడు. భార్యాభర్తలిద్దరూ ప్రైవేట్ ఉద్యోగులు. వినోద్ ఇటీవల బైక్‌పై నుంచి పడటంతో భుజానికి గాయం అయింది. దీంతో ఇంటి వద్దే ఉంటున్నాడు. సోమవారం ఉదయం మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. వినోద్(40) ఆసుపత్రికి రోజువారి జనరల్ చెకప్ కోసం వెళ్లేందుకు ఇంట్లో ఈఎస్ఐ కార్డు కోసం వెతకగా దొరకలేదు. భార్య బట్టలు ఉతుకుతుండగా వినోద్ ఇంట్లోకి వెళ్లి బెడ్‌ర